క్లుప్తంగా

బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిల్ల నుంచి బుగ్గపల్లితండా వరకు రూ.6.50కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి రాక సందర్భంగా గ్రామస్తులు, బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అనంతరం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

సాక్షి, నెట్‌వర్క్: అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ విగ్రహాలకు వేర్వేరుగా అంగన్‌వాడీలు, ఆశాలు వినతిపత్రాలను ఇస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. వీరికి కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో శారద, నాగేంద్రమ్మ ,రాధిక, బాలేశ్వరి, పుష్పల, వెంకటేశ్వరమ్మ, వనునకుమారి, శోభ, విక్టోరియా, ప్రసన్న, రేవతి, భాగ్య, రాజశేఖర్, నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, బీరయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి ఖోఖో పోటీలు



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం వనపర్తి జిల్లా స్థాయి ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు పీఈటీలు దేవేందర్, మణ్యం తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు సోమవారం ఎంపీపీ కృష్ణానాయక్, ఎస్‌వీ రమేష్ అందించిన యూనిఫాంలను ఎంపీడీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ పాండు నాయక్‌తో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం అండర్ 17, అండర్ 14 లెవల్ బాల బాలికలకు ఖోఖో పోటీలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చందర్, షైని, విజయలక్ష్మి, శారద, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



పెబ్బేరు రూరల్: మండలంలోని గుమ్మడంతండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 33 మంది యువకులు సోమవారం వనపర్తిలోని మంత్రి క్యాంపు ఆఫీసులో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి బీఆర్ఎస్ కాండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మదనాపురం: మండలంలోని ద్వారకనగర్‌లో సోమవారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్కరాజు, నాయని చిట్టెమ్మ తో పాటు 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్థికసాయం అందజేత

పాన్‌గల్: మండలంలోని రేమద్దులకు చెందిన నీలం ఆనందం సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత పీట్ల కతాల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రూ.40వేలతో నిచ్చెన, స్టాండ్ ఏర్పాటు

గ్రామంలోని గాంధీ విగ్రహానికి రూ. 40 వేలు ఖర్చు చేసి నిచ్చెన, స్టాండ్‌ను బీఆర్ఎస్ నాయకుడు పీట్ల కతాల్ ఏర్పాటు చేశారు. గాంధీ విగ్రహానికి సరైన నిచ్చెన, స్టాండ్ లేక విగ్రహానికి పూలమాలలు వేసే సమయంలో చాలా ఇబ్బందులు ఉండేవి. ఈ విషయాన్ని కతాల్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి వాటిని ఏర్పాటు చేయించారు. వీటి ఏర్పాటుపై గ్రామస్తులు కతాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, బీఆర్ఎస్ నాయకుడు కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

పెబ్బేరు రూరల్: రెండు రోజుల నుంచి తన భార్య కనిపించడం లేదని వనపర్తి మండలంలోని నాగవరంతండాకు చెందిన రాత్లావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వనపర్తి రూరల్ ఎస్ఐ నాగన్న తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. నాగవరం తండాకు చెందిన రాత్లావత్ సెప్టెంబర్ 27న రాత్రి 9.30 నిమిషాలకు ఇంటి నుంచి వెళ్లి నేటికీ తిరిగి రాలేదని తెలిపారు. బంధువులు, తెలిసిన వారి ఇంటి వద్ద వెతికినా ఆచూకీ తెలవకపోడంతో భర్త రాత్లావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.



వనపర్తిలో నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్



కల్వరాలలో..



ఆర్టీసీ డిపో ఆవరణలో ..

గాంధీజీ నేటి యువతకు స్ఫూర్తి

సాక్షి, నెట్‌వర్క్: గాంధీజీ నడిచిన మార్గాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా మెలగాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి తనను తాను గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దుకుంటే సమాజం ఆదర్శవంతంగా తయారవుతుందన్నారు. మొక్కై వంగనిదే.. మానై వంగునా అన్నట్లు గాంధీ సూక్తులను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీలు మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, గుంతమౌనిక, కమలేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్లు పి.సుఖేశిని, మంగమ్మ, గాయత్రిరవియాదవ్, వైస్ చైర్మన్లు వాకిటీ శ్రీధర్, విజయభాస్కర్‌రెడ్డి, భీసం జయమ్మ, డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్‌గౌడ్, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సీఐ రత్నం, ఎస్ నరేందర్, ఆర్ఐ మహేష్, టీపీసీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, వాసుదేవ్ మూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ, వెంకట్‌రెడ్డి, ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నంబావిలో..



కొత్తకోటలో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ మౌనిక



వనపర్తి గ్రంథాలయం ఆవరణలో..



కొత్తకోటలో కాంగ్రెస్ నాయకులు



శ్రీరంగాపూర్‌లో..



వనపర్తిలో బీజేపీ నాయకులు



పాన్‌గల్‌లో..



ఆత్మకూర్‌లో..



అమరచింతలో..



ఆత్మకూర్‌లో ఆర్యవైశ్యులు



ఖిల్లాఘనపురంలో..



గోపాల్‌పేటలో..

ప్రజల హృదయాలను గెలువలేరు

వనపర్తి టౌన్: మోదీ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలు ఎన్ని ఇచ్చినా రాష్ట్ర ప్రజల హృదయాలను గెలువలేరని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ నాయకులు మోదీ వల్ల ఏదో జరుగుతుందని ఉత్తి మాటలు చెప్పుకోవడం తప్పితే ఆయన చేసిందేమి లేదని, నిత్యావసరాల సరుకుల ఖర్చులను పెంచి ప్రజలపై భారం మోపారని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరులో జరిగిన మోదీ బహిరంగ సభలో కృష్ణా జలాల్లో న్యాయంగా రావాల్సిన వాటా తేల్చి, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తారేమోనని ప్రజలు ఆశించినా నేరవేర లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటనారాయణ, రామేశ్వర్‌రెడ్డి, హరికుమార్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుదాం

వనపర్తి టౌన్: కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు భగత్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయగా.. జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవీపీఎస్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బీసన్న, శరత్, రంజిత్, శివ, బాల్‌రామ్, మధు, ఐద్వా నాయకులు సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: కుల నిర్మూలన, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. సోమవారం కేవీపీఎస్ సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నేటికీ దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, దావిద్, మొగులన్న, నాగన్న, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో మాట్లాడుతున్న నాయకులు

పరిసరాల శుభ్రతకు పాటుపడాలి

ఆత్మకూర్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారబోయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పుర చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హై సేవా, వేస్ట్ టూ వండర్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పురసిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

అమరచింత: మనతో పాటు మన ఇంటి చుట్టు ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామని బీడీ కార్మికుల దవాఖానా వైద్యులు డాక్టర్ రమేష్ గౌడ్, డాక్టర్ స్వాతి అన్నారు. స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈమేరకు స్వచ్ఛతపై మహిళలకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చేత్త సేకరణ వాహనంలో వేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వలు, పాడైన వస్తువులను ఉంచరాదని కోరారు. ఈగలు, దోమల వ్యాప్తి కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ అరుణ్, నర్సు అనిత తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న బీడీ కార్మికుల దవాఖానా వైద్యులు



ఆత్మకూర్‌లో..

వనపర్తిటౌన్: గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని 32వ వార్డులోని జిమ్ పార్కులో కౌన్సిలర్ నాగన్నయాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు పార్కులోని చెత్తను ఊడ్చి శుభ్రపరిచారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మల్లికార్జున స్వామి, పార్కు కమిటీ సభ్యుడు రాంరెడ్డి, సత్యం సాగర్, శివారెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చట్టానికి అందరూ సమానమే

పెబ్బేరు రూరల్: చట్టానికి అందరూ సమానమేనని న్యాయమూర్తి రజని అన్నారు. ఈ మేరకు ఆమె వనపర్తి మండల శివారులోని చేయూత వృద్ధాశ్రమంలో నాయవిజ్ఞాన సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు చట్టాల గురించి వారికి వివరించారు. అనంతరం వృద్ధులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు వైష్ణవి, అరుణ, నిర్మల, వెంకటేశ్వరమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

వనపర్తి టౌన్: ఎస్‌జీటీ టూ ఎస్ఏ, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం ప్రాబబుల్ ప్రమోషన్ లిస్ట్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ క్వాలిఫై అవసరం లేకుండా పదోన్నతులు కల్పించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో లిస్ట్‌లో ఉన్న ఎస్‌జీటీల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్‌జీటీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి నరేందర్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు జితేందర్, శ్రీనివాసులు, రాములు, బక్కన్న, బాల్‌రాజు, మద్దిలేటి, రజినీకాంత్, కవిత, సువర్ణ, కళావతి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

‘అరాచక ప్రభుత్వంపై తిరగబడదాం’

అమరచింత: ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై తిరగబడేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్ అన్నారు. టీపీసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ‘తిరగబడదాం తరమికొడదాం’ అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని చంద్రనాయక్‌తండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికీ గ్యారంటీ కార్డు పథకాలను వివరిస్తూ పోస్టు కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, సాగుకు 24 గంటల ఉచిత కరెంటు, దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నా హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కట్టిన ప్రాజెక్టులకు మరమ్మతు చేపట్టలేని బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట తమ ఇంటి ఆదాయాన్ని పెంచుకుందని ఆరోపించారు. మక్తల్ నియోజక వర్గంలో ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, రహదారులను సైతం నిర్మించలేని స్థితిలో ఎమ్మెల్యే చిట్టెం ఉన్నారని తూర్పారబట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, నాయకులు అరుణ్ కుమార్, హనుమంతు నాయక్, తౌఫిక్, పోసిరిగారి విష్ణు, నాగునాయక్, ప్రకాశం, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: రెండు దఫాలుగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్ మరోసారి ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అక్బర్ అన్నారు. సోమవారం కొత్తకోటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 మార్చి 24న అసెంబ్లీ సాక్షిగా పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కొత్తకోటలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ ఎందుకు నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో రాఘువేందర్‌గౌడ్, ప్రవీన్‌కుమార్, చాంద్‌పాష, మహేష్, రహమత్, అశోక్, రాజు, అంజి, అన్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని టీపీసీసీ సభ్యుడు సీఆర్ జగదీశ్వర్‌రావు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సత్యమేవ జయతే పాదయాత్రలో భాగంగా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, జాతిపిత గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ అబ్జర్వర్ రాజీవ్‌జమాఖండికర్, వాసుదేవ్‌మూర్తి, గాదెల సుధారాణి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాదర్‌పాష తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చంద్రనాయక్‌తండాలో..

మీడియాపై నిర్బంధం తగదు



పెబ్బేరు రూరల్: మీడియాపై నిర్బంధం, అణచివేత ప్రజాస్వామ్యానికే పెను ముప్పని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధగౌడ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీయుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మీడియాను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణ చట్టం, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపిన మీడియాను అణచివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పాలకులు, ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ భద్రత లేని, సమాజం కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, విద్య, ఆరోగ్యం, ఉద్యోగ భద్రత, విధుల్లో రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో మల్యాల బాలస్వామి, మాధవరావు, నవీన్‌గౌడ్, ఊశన్న, పార్థారెడ్డి, రాజు, కొత్తం రాజేందర్, కొండన్నయాదవ్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ మండప నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్‌లో ఆంజనేయ స్వామి ఆలయ మండపం నిర్మాణం కోసం గ్రామానికి చెందిన సురభి కిషన్‌రావు, బాలచందర్‌రావు రూ.2 లక్షల విరాళాన్ని సోమవారం అందజేశారు. దీంతో పాటు ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రూ. 5వేలు ఇచ్చారు. ఆలయం మండపం అభివృద్ధికి తమ వంతు ఆర్థికసాయం అందించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

వెండి కిరీటం బహూకరణ

పెబ్బేర్ రూరల్: హైదరాబాద్ వాస్తవ్యులు వడ్ల సంధ్యారాణి, వడ్ల రమేష్ దంపతులు పాతపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి 515 గ్రాముల వెండి కిరీటం, 355 గ్రాముల పాదాలను సర్పంచ్ రవీందర్‌నాయుడు ఆద్వర్యంలో సోమవారం పూజారికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

